

చీనీ టన్ను రూ.32 వేలు
అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం చీనీకాయలు టన్ను గరిష్ట ధర రూ.32 వేలు పలికాయి.



దుర్గం.. ప్రగతి పథం
వైఎస్సార్ సీపీ హయాంలో కళ్యాణదుర్గం నియోజకవర్గం ప్రగతి పథంలో దూసుకుపోయింది.

8లో

గరిష్టం/కనిష్టం
39.3°/22.4°

అనంతపురం జిల్లా అంతటా బుధవారం ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గాయి. ఉక్కపోత, వడగాల్పులు తీవ్రత కొనసాగింది. గంటకు 6 నుంచి 10 కిలోమీటర్ల వేగంతో వడగాల్పులు వీచాయి.

న్యూస్‌రీల్

'అనంతపురం' డీఐజీగా డాక్టర్ షేముషి



అనంతపురం: అనంతపురం రేంజ్ డీఐజీగా డాక్టర్ షేముషి నియమితులయ్యారు. బుధవారం కేంద్ర ఎన్నికల సంఘం ప్రిన్సిపల్ సెక్రటరీ అవినాష్ కుమార్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈమె 2008 బ్యాచ్ ఆంధ్రా కేడర్ ఐపీఎస్ అధికారిణి. డీఐజీగా బుధవారం సాయంత్రం 5 గంటల్లోపు రిపోర్టు చేసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘం ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాలు జారీ చేశారు.

ఒత్తిళ్లకు తలొగ్గొద్దు

అనంతపురం అర్బన్: 'సార్వత్రిక ఎన్నికల్లో అత్యంత ప్రధానమైన పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి. ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకూడదు. పోలింగ్ విధుల్లో విమర్శలకు, వివాదాలకు తావివ్వకుండా అత్యుత్తమ పనితీరు చూపాలి' అని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.వినోద్‌కుమార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నుంచి రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు తదితరులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్‌కు మరో నాలుగు రోజులు మాత్రమే ఉన్న నేపథ్యంలో అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలన్నారు. జిల్లా యంత్రాంగానికి అన్నిస్థాయిల అధికారులూ సహకరించాలని సూచించారు. తహసీల్దార్లు, ఎంపీడీఓలకు స్టాటిస్టిక్ సర్వైలెన్స్ బృందాలను కేటాయించామన్నారు. ఈ నాలుగు రోజులు అప్రమత్తంగా ఉంటూ నిఘా పెంచాలన్నారు. మద్యం, నగదు, ఇతర వస్తువుల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఎన్నికల సామగ్రి పంపిణీకి సంబంధించి నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలన్నారు. వర్షం కురిసినా ఇబ్బంది లేకుండా టార్పాలిన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమపై ఉన్న కేసులు వివరాలను రెండు దఫాలుగా ప్రకటించాలన్నారు. కేసుల వివరాలను రెండో సారి ప్రకటించని అభ్యర్థులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆదేశించారు. సమావేశంలో జెడ్పీ సీఈఓ వైఖోమ్ నిదియా దేవి, నగర పాలక కమిషనర్ మేఘ స్వరూప్, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న పాల్గొన్నారు.

పాలిసెట్‌లో ప్రతిభ

- షణ్ముఖ శర్మకు జిల్లాస్థాయి మొదటి ర్యాంకు





షణ్ముఖ శర్మ, రోహిత్ సాయి వర్మ, సాహితీ

అనంతపురం: డిప్లొమో కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన పాలిసెట్ ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. జిల్లాలో మొత్తం 7,819 మంది అభ్యర్థులకు 6,759 (86 శాతం) మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. బాలురు 4,628 మందికి గాను 3,932 మంది, బాలికలు 3,191 మందికి గాను 2,827 మంది ఉత్తీర్ణత మార్కులు సాధించారు. వై. షణ్ముఖ శర్మ జిల్లా స్థాయిలో ఒకటో ర్యాంకు (రాష్ట్రస్థాయిలో 51వ ర్యాంకు), వి. రోహిత్ సాయివర్మ జిల్లా స్థాయిలో రెండో ర్యాంకు (రాష్ట్రస్థాయిలో 59), బి. సాహితీ జిల్లా స్థాయి మూడో ర్యాంకు (రాష్ట్రస్థాయిలో 160వ) దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సి. జయచంద్రా రెడ్డి, పాలిసెట్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. రామకృష్ణా రెడ్డి వారిని అభినందించారు.



అన్నొస్తున్నాడు..

నేడు కళ్యాణదుర్గానికి జననేత జగన్




సిద్ధమైన హెలిప్యాడ్, ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య, పార్టీ పరిశీలకులు ఎంఆర్‌సీ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పైలా, నాయకుడు ఉమా తదితరులు

సాక్షి, అనంతపురం: గత ఐదేళ్లు సంక్షేమాభివృద్ధిని పరుగులు పెట్టించి, అన్ని వర్గాల నుంచి విశేష ఆదరణ పొందిన జననేత, సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గురువారం కళ్యాణదుర్గం రానున్నారు. కర్నూలు జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అనంతరం అక్కడి నుంచి హెలికాప్టర్‌లో మధ్యాహ్నం ఒంటి గంటకు కళ్యాణదుర్గంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. సభాస్థలికి 1.30 గంటలకు చేరుకుని వైఎస్సార్ సీపీ శ్రేణులు, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్యను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించనున్నారు. పోలింగ్‌కు నాలుగు రోజులు గడువు ఉండటం, కళ్యాణదుర్గం వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా తలారి రంగయ్యను ప్రకటించిన తర్వాత తొలిసారిగా ఇక్కడికి సీఎం వైఎస్ జగన్ ఎన్నికల ప్రచారానికి వస్తుండటంతో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తల్లో నూతనోత్సాహం నెలకొంది.

చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమాభివృద్ధి

వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక ఉమ్మడి జిల్లాలో కనీవినీ ఎరుగని రీతిలో సంక్షేమాభివృద్ధి జరిగింది. కళ్యాణదుర్గంలో అయితే చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరింది. మరోవైపు అభివృద్ధి పనులు అంతే స్థాయిలో జరిగాయి. రైతు భరోసా, అమ్మ ఒడి, చేయూత, ఇన్‌పుట్ సబ్సిడీ, ఈబీసీ నేస్తం, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, ఆరోగ్య శ్రీ, రైతులకు సున్నావడ్డీ తదితర పథకాల ద్వారా ఐదేళ్లలో రూ. నాలుగు వేల కోట్లకు పైగా లబ్ధి చేకూర్చి 'దుర్గం' ప్రజల హృదయాల్లో సీఎం జగన్ చెరగని ముద్ర వేసుకున్నారు.

తరలిరానున్న శ్రేణులు

పథకాలతో తమను ఆదుకున్న సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి బ్రహ్మరథం పట్టేందుకు ఇప్పటికే కళ్యాణదుర్గం ప్రజలు సిద్ధమైపోయారు. సీఎం ప్రసంగాన్ని వినేందుకు నియోజకవర్గంలోని కంబదూరు, బ్రహ్మసముద్రం,కుందుర్పి,కళ్యాణదుర్గం, శెట్టూరు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో జనం తరలిరానున్నారు. వారికి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు.

తరలి రండి..

సీఎం బహిరంగ సభ కోసం వైఎస్సార్ సీపీ నేతలు భారీ ఏర్పాట్లు చేశారు. బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, పార్టీ పరిశీలకులు ఎంఆర్‌సీ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, పార్టీ నేతలు ఉమా మహేశ్వర నాయుడు, కలేకుర్తి జయరామిరెడ్డి, రామకృష్ణ బహిరంగ సభ ఏర్పాట్లు, హెలిప్యాడ్‌ను పరిశీలించారు. అనంతరం తలారి రంగయ్య మాట్లాడుతూ.. కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి వైఎస్సార్ సీపీ అభిమానులు, కార్యకర్తలు, నేతలు, ప్రజలు తరలి వచ్చి సీఎం పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

27 మండలాల్లో వర్షం

అనంతపురం అగ్రికల్చర్: వరుణుడు కరుణించడంతో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు 27 మండలాల పరిధిలో 14.6 మి.మీ సగటు వర్షపాతం నమోదైంది. మండే ఎండలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న జిల్లా వాసులు వాన చినుకుల మధ్య సేద తీరారు. గుత్తి 47.2 మి.మీ, బ్రహ్మసముద్రం 42.2 మి.మీ, యాడికి 40 మి.మీ, ఆత్మకూరు 30 మి.మీ, శెట్టూరు 28.4 మి.మీ, వజ్రకరూరు 24.2 మి.మీ, పామిడి 22.2 మి.మీ మేర పదును వర్షం కురిసింది. రాప్తాడు 18.2 మి.మీ, కూడేరు 17.2 మి.మీ, అనంతపురం 16.8 మి.మీ, తాడిపత్రి 16.4 మి.మీ, శింగనమల 16.2 మి.మీ, నార్పల 14.2 మి.మీ, బుక్కరాయసముద్రం 14.2 మి.మీ, పెద్దపప్పూరు 13.8 మి.మీ, గుమ్మఘట్ట 12.4 మి.మీ, గార్లదిన్నె 11.2 మి.మీ మేర మోస్తరుగా వర్షపాతం నమోదైంది. మరికొన్ని మండలాల్లో తేలికపాటి నుంచి తుంపర్లు పడ్డాయి. కణేకల్లు, బొమ్మనహాళ్, విడపనకల్లు, కుందుర్పి మండ లాల్లో వర్షపాతం నమోదు కాలేదు. శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో 29 మండలాల పరిధిలో 9.4 మి.మీ వర్షపాతం నమోదైంది. సోమందేపల్లి 36 మి.మీ, లేపాక్షి 24.6 మి.మీ, పరిగి 24.2 మి.మీ, తనకల్లు 24 మి.మీ, అమరాపురం 19.4 మి.మీ, అమడ గూరు 18.4 మి.మీ, చిలమత్తూరు 15.8 మి.మీ, గుడిబండ 12.4 మి.మీ, రామగిరి 12.2 మి.మీ, బత్తలపల్లి 11.8 మి.మీ, పెనుకొండ 10.8 మి.మీ మేర వర్షం కురిసింది. మిగతా మండలాల్లో మోస్తరు నుంచి తేలికపాటి వర్షపాతం నమోదైంది. తొలకరికి ముందే జల్లులు పడటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తుండగా, వేసవితాపం నుంచి జనానికి కాస్తంత ఉపశమనం లభించింది.

వ్యయ పర్యవేక్షణ పక్కాగా చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగమ్, చిత్రంలో కలెక్టర్

అనంతపురం అర్బన్: 'ఎన్నికల వ్యయ పర్యవేక్షణ పక్కాగా చేపట్టాలి. ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల మధ్య మెరుగైన సమన్వయం ఉండాలి. సుహృద్భావ వాతావరణంలో పనిచేయాలి. క్షేత్రస్థాయిలో సమాచారాన్ని ఆలస్యం చేయకుండా చేరవేయాలి' అని ఎన్నికల ప్రత్యేక వ్యయ పరిశీకులు నీనా నిగమ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూభవన్‌లో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.వినోద్‌కుమార్, ఎన్నికల వ్యయ పరిశీలకులతో కలిసి నోడల్ అధికారులు, ఎంసీఎంసీ నోడల్ అధికారులు తదితరులలో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, స్టాటిక్ సర్వైలెన్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలన్నారు.అభ్యర్థుల ఎన్నికల వ్యయాలపై నిఘా ఉంచాలన్నారు. రిజిస్టర్లలో ప్రతి ఖర్చు నమోదు చేయాలని చెప్పారు. మద్యం, డబ్బు, ఇతర వస్తువులు పంపిణీ చేస్తుంటే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

నగదు బదిలీపై దృష్టి పెట్టండి

యూపీఐ ద్వారా చిన్నస్థాయిలో నగదు బదిలీ జరిగే అవకాశం ఉంటుంది కాబట్టి అలాంటి వాటిపై ప్రత్యేక దృష్టిపెట్టాలని ఆదేశించారు. ఒకే ఖాతా నుంచి ఎక్కువ మందికి నగదు బదిలీ జరుగుతునట్లు గుర్తిస్తే తక్షణం అప్రమత్తం కావాలన్నారు. ఆ ఖాతా ఎవరిది..? ఎక్కువ మందికి ఎందుకు నగదు బదిలీ చేస్తున్నారు..? తదితర అంశాలపై విచారణ చేయాలన్నారు. అనంతరం కలెక్టరేట్‌లోని జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ప్రత్యేక వ్యయ పరిశీకులు తనిఖీ చేశారు. సమావేశంలో పరిశీలకులు విలాస్ వి.షిండే, నితిన్ అగర్వాల్, రాందాస్ టి.కాలే, అమిత్ కుమార్, బి.వినాయక్, రిథమ్ బద్జ, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, నగర పాలక కమిషనర్ మేఘ స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత.. ఆత్మ ఘోష
గుర్తుందా బాబూ

టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు అన్యాయం

- కేవలం 105 కుటుంబాలకు రూ.5.25 కోట్లు ఇచ్చి నిలుపుదల
- అర్హత కలిగిన 110 కుటుంబాలకు పైసా ఇవ్వకుండా మోసం చేసిన చంద్రబాబు
- బాధితులు ఐదేళ్లూ తిరిగినా పట్టించుకోని వైనం
- పరిహారం కోసమే ఆత్మహత్య చేసుకుంటారని వ్యాఖ్యలు
- 2019లో వైఎస్ జగన్ సీఎం కాగానే బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పంపిణీ



చంద్రబాబు హయాంలో రైతు ఆత్మహత్యలు	382
పరిహారం మంజూరు చేసింది	105 మందికి రూ.5.25 కోట్లు
అర్హత లేదని జాబితా నుంచి తొలగించింది	167 మంది
అర్హత ఉన్నా పరిహారం ఇవ్వకుండా ఎగ్గొట్టినవి	110 మందికి
జగన్ సర్కారు హయాంలో ఎక్స్‌గ్రేషియా విడుదల	280 మందికి రూ.17.40 కోట్లు

అనంతపురం అగ్రికల్చర్: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు ఏ మాత్రమూ మానవత్వం లేదని అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను చూస్తే స్పష్టంగా అర్థమవుతుంది. 2014–2019 మధ్య ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు హయాంలో వర్షాలు లేక, పంటలు పండక కరువు విలయతాండవం చేసింది. అప్పులు పెరగడం, పిల్లల పెళ్లిళ్లు, చదువులు, కుటుంబ పోషణ భారమై వందలాది మంది రైతులు పురుగు మందు తాగి, తోటల్లో చెట్లకు ఉరితాడు బిగించుకుని బలవన్మరణం పొందిన విషాదకర సంఘటనలు చోటు చేసుకున్నాయి. బాధిత కుటుంబాలు రోడ్డున పడకుండా ఆదుకోవాల్సిన చంద్రబాబునాయుడు రైతులను చాలా చిన్నచూపు చూశారు. పరిహారం కోసమైనా ఆత్మహత్యలు చేసుకుంటారని మానవత్వం మరచి రైతులను హేళన చేసి మాట్లాడారు. వ్యవసాయం దండగ అంటూ సంక్షోభంలోకి నెట్టారు. ఏదో కంటితుడుపు చర్యగా....గోరంత పరిహారం ఇచ్చి కొండంత ప్రచారం చేసుకున్నారు.

382 మంది రైతులు ఆత్మహత్య

ఐదేళ్ల చంద్రబాబు హయాంలో 382 మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నట్లు రికార్డులు చెబుతున్నాయి. ఏటా అంటే 2014లో 39 మంది, 2015లో 130 మంది, 2016లో 64 మంది, 2017లో 47 మంది, 2018లో 80 మంది, 2019లో 22 మంది... ఇలా అప్పుల బాధతో రైతులు పిట్టల్లా రాలిపోయారు. పరిహారం ఇవ్వడానికి ఇష్టం లేని అప్పటి చంద్రబాబు సర్కారు సవాలక్ష నిబంధనలు పెట్టి 167 మందిని జాబితా నుంచి తొలగించింది. అర్హత జాబితాలో చేర్చిన 215 మందిలో కూడా ఐదేళ్లలో విడతల వారీగా 105 మంది బాధితులకు రూ.5 లక్షలు చొప్పున కేవలం రూ.5.25 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. దీంతో అర్హత కలిగిన 110 మంది రైతు కుటుంబాలకు పరిహారం ఇవ్వకుండా ఎగ్గొట్టిదగా చేయడంతో వారు ఆశలు వదిలేసుకున్నారు.

రైతు ఇంట పెద్ద కొడుకులా వైఎస్ జగన్:

ఎన్నికల వరకే రాజకీయాలు, ఆ తర్వాత కులాలు, మతాలు, పార్టీలు, వర్గాలను చూడకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తానని ప్రకటించినట్లుగానే 2019 మేలో సీఎంగా బాధ్యతలు చేపట్టిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నట్లుగానే అపన్న హస్తం అందించారు. చంద్రబాబు హయాంలో పరిహారానికి నోచుకోని 110 మంది రైతు ఆత్మహత్య బాధితులకు మొదటి ప్రాధాన్యతగా పరిహారం అందించి శభాష్ అనిపించుకున్నారు. జాబితాలు ఆధారంగా క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలించి 110 మంది బాధితుల ఖాతాల్లోకి రూ.5 లక్షలు చొప్పున రూ.5.50 కోట్లు నేరుగా జమ చేశారు. ఇందులో ఎక్కడా ప్రచార ఆర్భాటానికి వెళ్లలేదు. సత్వరమే పరిహారం అందేలా గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయి కమిటీలు వేసి గ్రీన్‌ఛానల్, కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసి సకాలంలో బాధిత రైతు కుటుంబాలకు ఆర్థికసాయం అందజేశారు. అలాగే, 2019 తర్వాత జరిగిన రైతు ఆత్మహత్యలకు రూ.7 లక్షలకు పరిహారం పెంచి ఈ ఐదేళ్లలో ఉమ్మడి జిల్లా పరిధిలో 170 మంది బాధిత కుటుంబాలకు రూ.11.90 కోట్లు జమ చేశారు. మొత్తమ్మీద అటు చంద్రబాబు 110 మంది బాధితులతో పాటు ఈ ప్రభుత్వంలో జరిగిన 170 మందికి రూ.17.40 కోట్లు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడంతో వారి కుటుంబాలు కష్టాల నుంచి గట్టెక్కాయి.

జగన్ రైతు పక్షపాతి



పంటలు చేతికిరాక రూ.10 లక్షల దాకా అప్పులు మిగిలిపోయాయి. ఎలా తీర్చేది అంటూ మదనపడుతూ నా భార్య బి.ఉమాదేవి 2014 ఆగస్టు 13న తోటలోనే పురుగులు మందు తాగి చనిపోయింది. అప్పటి చంద్రబాబు ప్రభుత్వంలో అధికారులు వచ్చి అన్ని పరిశీలించుకుని పరిహారం వస్తుందని చెప్పి వెళ్లారు. సంవత్సరాలు గడిచినా పరిహారం గురించి అతీగతి లేదు. 2019లో చంద్రబాబు ప్రభుత్వం దిగిపోయింది. ఇక పరిహారంపై ఆశలు పూర్తిగా వదిలేసుకున్నాం. కానీ... 2020లో నా బ్యాంకు ఖాతాలోకి రూ.5 లక్షల పరిహారం జమ అయింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రైతు పక్షపాతిగా వ్యవహరించి న్యాయం చేసింది.

– బి.వెంకటరాముడు, రైతు, మన్నీల, అనంతపురం రూరల్ మండలం




బెళుగుప్పలో వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వ నిర్వహించిన రోడ్‌షోలో భారీ సంఖ్యలో పాల్గొన్న జనం, (ఇన్‌సెట్) శంకరనారాయణ, విశ్వను గజమాలతో సన్మానిస్తున్న దృశ్యం




ఆత్మకూరు మండలం మదిగుబ్బలో నిర్వహించిన సభకు హాజరైన వైఎస్సార్ సీపీ శ్రేణులు (ఇన్‌సెట్) ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి




తాడిపత్రిలో నిర్వహించిన రోడ్‌షోలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



గార్లదిన్నె మండలం కల్లూరులో ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు నిర్వహించిన ప్రచారంలో కదం తొక్కిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

కదనరంగం..
'ఫ్యాన్స్' ఉత్సాహం

పోలింగ్‌కు సమయం సమీపిస్తుండడంతో అభ్యర్థులు ప్రచార వేగం పెంచారు. కదనరంగంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు ఉత్సాహంగా సాగుతున్నాయి. ఐదేళ్లలో జరిగిన సంక్షేమాభివృద్ధిని ప్రజలకు వివరిస్తున్నారు. ఓట్లు అభ్యర్థిస్తున్నారు. – సాక్షి నెట్‌వర్క్



బొమ్మనహాళ్ మండలం గోవింద వాడలో రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద రెడ్డి నిర్వహించిన రోడ్ షోలో పాల్గొన్న జనం

క్లుప్తంగా

కర్ణాటక మద్యం స్వాధీనం



స్వాధీనం చేసుకున్న మద్యాన్ని చూపుతున్న సెబ్ అధికారులు

ఉరవకొండ: విడపనకల్లు మండలం వి.కొత్త కోట గ్రామ శివారులో అక్రమంగా కర్ణాటక నుంచి మద్యం తరలిస్తున్న ఇద్దరిని సెబ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు సెబ్ ఇన్‌స్పెక్టర్ కిషోర్‌కుమార్ తెలిపారు. వి.కొత్తకోట శివారులో బుధవారం ఉదయం రూట్ వాచ్ చేస్తున్న సమయంలో ద్విచక్ర వాహనంపై విడపనకల్లుకు చెందిన సప్తగిరి, వెంకటేసు కర్ణాటక మద్యం తరలిస్తూ పట్టుబడ్డారన్నారు. వీరి నుంచి 2,016 టెట్రా ప్యాకెట్ల మద్యం స్వాధీనం చేసుకుని ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసినట్లు వివరించారు. నిందితులపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు పేర్కొన్నారు.

రాయలసీమ ద్రోహి బాబు



విలేకరులతో మాట్లాడుతున్న రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి

తాడిపత్రి రూరల్: ముఖ్యమంత్రిగా 14 ఏళ్లు పనిచేసిన చంద్రబాబు.. సీమ అభివృద్ధిని ఏ మాత్రం పట్టించుకోలేదని రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి మండిపడ్డారు. తాడిపత్రిలోని కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాయలసీమ అభివృద్ధి సీఎం వైఎస్ జగన్‌తోనే సాధ్యమవుతుందని ఈ ఐదేళ్ల పాలనలో నిరూపితమైందన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణను అడ్డుకోవడం ద్వారా రాయలసీమ ద్రోహిగా మిగిలిన చంద్రబాబుకు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ప్రజలకు వరమన్నారు. సమావేశంలో నాయకులు భాస్కరరెడ్డి, రంగనాయకులు,, రామ్మోహన్‌రెడ్డి, నూర్ మహమ్మద్, ప్రతాపరెడ్డి, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

వాసంతి @ ఐఎఫ్ఎస్



సోమందేపల్లి: మండలంలోని నాగినయని చెరువు పంచాయతీ కార్యదర్శి వాసంతి యూపీఎస్సీలో సత్తా చాటారు. బుధవారం విడుదలైన ఫలితాల్లో ఐఎఫ్ఎస్‌కు ఎంపికయ్యారు. వాసంతి స్వగ్రామం గోరంట్ల మండలం గౌనివారిపల్లి కాగా, తండ్రి గోవిందరెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పెనుకొండ మండలంలో పనిచేస్తున్నారు. 2019లో గ్రేడ్-3 పంచాయతీ కార్యదర్శిగా ఎంపికైన వాసంతి.. జాతీయ స్థాయిలో 50వ ర్యాంకు దక్కించుకుని ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్‌కు ఎంపికయ్యారు.

‘దుర్గం’.. ప్రగతి పథం

కళ్యాణదుర్గం నియోజకవర్గం ఒకప్పుడు చాలా వెనుకబడి ఉండేది. కరువు కాటకాలతో రైతులు, ప్రజలు ఇబ్బంది పడేవారు. ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు వలస వెళ్లేవారు. సారవంతమైన భూములు ఉన్నా..సరైన నీటివనరులు లేక బీడుగా ఉండేవి. ఈ ప్రాంతం నుంచి పలువురు రాజకీయంగా ఉన్నత పదవులు చేపట్టినా..అభివృద్ధి గురించి మాత్రం ఆలోచించేవారు కాదు. కానీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక ఇక్కడి పరిస్థితులు మారిపోయాయి. నియోజకవర్గం ప్రగతి పథంలో పయనిస్తోంది. సంక్షేమ పథకాలతో ప్రజల జీవనప్రమాణాలు మెరుగయ్యాయి. ఉద్యాన, సంప్రదాయ పంటల సాగులో రైతులు సత్తా చాటుతున్నారు. జగన్ మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక వర్షాలు సమృద్ధిగా కురిసి భైరవానితిప్ప ప్రాజెక్టు (బీటీపీ)కు నీరు సమృద్ధిగా చేరడంతో పంటల సాగుకు ఢోకా లేకుండా పోయింది.



కళ్యాణదుర్గం పట్టణం వ్యూ

నియోజకవర్గ కళ్యాణదుర్గం ముఖచిత్రం



2022 సెప్టెంబర్‌లో బీటీపీ గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలిన దృశ్యం (ఫైల్)

- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత అభివృద్ధి పరుగులు
- రూ.4,127 కోట్లతో సంక్షేమం, అభివృద్ధి
- వరదాయినిగా భైరవానితిప్ప ప్రాజెక్టు

కళ్యాణదుర్గం: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటైన అనతి కాలంలోనే కళ్యాణదుర్గం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళుతోంది. గతంలో ఎన్నడూ లేనంతగా రూ.4,127 కోట్లతో సంక్షేమ పథకాలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందివ్వడంతో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలను శరవేగంగా పూర్తి చేయిస్తూ వచ్చారు. జిల్లా కేంద్రం నుంచి 4 లైన్ల రహదారి ఏర్పాటు కావడంతో రాకపోకలు సులువయ్యాయి. ప్రభుత్వ ప్రోత్సాహంతో ఉద్యాన పంటల సాగు, ప్రకృతి వ్యవసాయాన్ని చేపట్టి రైతులు లాభాలు గడిస్తున్నారు. ఎంపీ కోటా కింద రూ.కోట్ల వ్యయంతో ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య తాగునీటి బోర్లు వేయించారు. దాదాపు 40 ఏళ్ల సమస్యగా ఉన్న కన్నేపల్లి-భూపసముద్రం గ్రామాల మధ్య బ్రిడ్జి పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇందు కోసం ప్రభుత్వం రూ.30 కోట్లను వెచ్చిస్తోంది. దశాబ్దాలుగా రోడ్డు సౌకర్యం లేని కన్నేపల్లి- యాటకల్లు గ్రామాల మధ్య సుమారు 20 కిలోమీటర్ల మేర రూ.13 కోట్లతో రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు రూ.6 కోట్లతో బీటీ, సీసీ రోడ్లు నిర్మించారు. రూ.250 కోట్లతో రాయదుర్గం నుంచి కర్ణాటకలోని తుమకూరుకు రైలు మార్గం ఏర్పాటైంది.

‘భైరవానితిప్ప’కు జలకళ

నియోజకవర్గంలో వర్షాధారం కింద 62,038 హెక్టార్లు, బోరు బావుల కింద 16,702 హెక్టార్లలో వ్యవసాయ భూములు ఉండగా వీటికి జీవనాడిగా బీటీ ప్రాజెక్ట్ నిలిచింది. దశాబ్దాలుగా నీటి బొట్టు లేక బోసిపోయిన బీటీపీ 2019 తర్వాత సీఎం వైఎస్ జగన్ పాలనలో అనూహ్యంగా పూర్తి స్థాయి జలకళను సంతరించుకుంది. ప్రాజెక్ట్ కింద ఆయకట్టు సాగులోకి వచ్చింది. నీటి లభ్యత తక్కువగా ఉన్న బీటీపీకి జీడిపల్లి రిజర్వాయర్ నుంచి కృష్ణా జలాలను అందించేందుకు జగన్ సర్కార్ శ్రీకారం చుట్టింది. చంద్రబాబు హయాంలో కేవలం మాటలకే పరిమితమైన పనులు వైఎస్ జగన్ పాలనలో ఊపందుకున్నాయి. భూసేకరణ ప్రక్రియ పూర్తయి నిర్వాసితులకు పరిహారాన్ని సైతం ప్రభుత్వం అందజేసింది. ఈ పనులు పూర్తయితే కళ్యాణదుర్గం ప్రాంతం కోనసీమను మరిపిస్తుందని వ్యవసాయ నిపుణులు అంటున్నారు.

నాడు కడగండ్లు

భౌగోళికంగా జిల్లా కేంద్రం అనంతపురానికి పశ్చిమంగా 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న కళ్యాణదుర్గం నియోజకవర్గం కర్ణాటక సరిహద్దుతో ముడిపడి ఉంది. మెట్ట భూములే అధికంగా ఉన్నాయి. దీంతో నియోజకవర్గ ప్రజలు పూర్తిగా వ్యవసాయం, దాని అనుబంధ రంగాలపైనే ఆధారపడి జీవనం సాగిస్తూ వస్తున్నారు. గత పాలకుల ఉదాసీన వైఖరి కారణంగా ఈ ప్రాంతం పూర్తిగా వెనుకబాటుకు గురైంది. 14 సంవత్సరాల పాటు చంద్రబాబు పాలనలో ఉన్నా అభివృద్ధికి నోచుకోలేకపోయింది. చివరకు జిల్లా కేంద్రం నుంచి రాకపోకలు సాగించేందుకు రోడ్డు సౌకర్యం కూడా సక్రమంగా లేక ఈ ప్రాంత ప్రజలు అప్పట్లో నరకయాతన అనుభవించారు.

దుర్గం రాజకీయం విలక్షణం

కళ్యాణదుర్గం నియోజకవర్గం విలక్షణమైన రాజకీయానికి పెట్టింది పేరు. ఓ పదేళ్లుగా రెండు కుటుంబాలదే ఇక్కడ రాజకీయ ఆధిపత్యం కొనసాగుతూ వచ్చింది. టీడీపీకి చెందిన ఉన్నం, ఉమ కుటుంబాల మధ్య గట్టి పోటీనే నడిచింది. అయితే పార్టీ అధినేత చేతిలో ఈ రెండు కుటుంబాలూ వంచనకు గురయ్యాయి. ప్రత్యక్ష రాజకీయాలకు ఓ కుటుంబం దూరం కాగా, ఉమ మాత్రం వైఎస్సార్‌సీపీలో చేరి చురుకుగా దూసుకెళుతున్నారు. భవిష్యత్‌లో నియోజకవర్గంలో టీడీపీని నామరూపాలు లేకుండా చేయడమే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు.

ఒకరి తర్వాత ఒకరు...

బ్రహ్మసముద్రం, శెట్టూరు, కుందుర్పి, కంబదూరు మండలాలతో కలిపి కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రంగా ఏర్పడింది. 2009 నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా ఎలాంటి కొత్త ప్రాంతాలు కలవలేదు. నియోజకవర్గ ప్రజలు ఓ సారి ఎన్నుకున్న అభ్యర్థికి తర్వాత ఐదేళ్లు విరామం ప్రకటిస్తూ ప్రతి ఎన్నికల్లోనూ విలక్షణమైన తీర్పు నిస్తూ వస్తున్నారు. 1952లో కాంగ్రెస్ తరపున బరిలో నిలిచిన నారాయణప్ప సందా ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1962లో జరిగిన ఎన్నికల్లో జనతా పార్టీ తరపున హిందీ నరసప్ప, 1967లో స్వతంత్ర అభ్యర్థిగా టీసీ మారెప్ప, 1972లో కాంగ్రెస్ తరపున ఎం.లక్ష్మీదేవి, 1978లో జనతాపార్టీ అభ్యర్థిగా హిందీ నరసప్ప, 1983లో స్వతంత్ర అభ్యర్థిగా టీసీ మారెప్ప, 1985లో సీపీఐ నుంచి ఫకీరప్ప, 1987లో టీడీపీ తరపున బీసీ గోవిందప్ప, 1989లో కాంగ్రెస్ తరపున లక్ష్మీదేవి, 1994లో టీడీపీ అభ్యర్థిగా బీసీ గోవిందప్ప, 1999లో టీడీపీ తరపున ఎ.శారదాంబ, 2004లో టీడీపీ తరపున బీసీ గోవిందప్ప, 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్.రఘువీరారెడ్డి, 2014లో టీడీపీ తరపున వి.హనుమంతరాయ చౌదరి, 2019లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా కేవీ ఉషశ్రీచరణ్ గెలుపొందారు. గతంలో ఎమ్మెల్యేలుగా గెలుపొందిన ఎం.లక్ష్మీదేవి, ఎన్.రఘువీరారెడ్డి మంత్రి పదవులు చేపట్టారు. తాజాగా 2019 ఎన్నికల్లో గెలుపొందిన ఉషశ్రీచరణ్ సైతం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగుతున్నారు.

నియోజకవర్గం సమాచారం	వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు	గ్రామ సచివాలయాలు	రైతు భరోసా కేంద్రాలు
	48	73	71

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఓటర్ల వివరాలు..	మొత్తం ఓటర్లు	పురుషులు	మహిళా ఓటర్లు	ఇతరులు
	2,30,785	1,14,356	1,16,422	07



నియోజకవర్గ ప్రత్యేకతలు

- కళ్యాణదుర్గంలో అక్కమాంబ ఆలయం నియోజకవర్గానికే తలమానికంగా నిలిచింది. ఏటా వేసవిలో జరిగే తిరునాళ్లకు ఏపీ, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారు.
- కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఎంతో మంది ప్రముఖులు స్వాతంత్ర్య సంగ్రామంలో పోరాటం చేశారు. ఇందులో ఐదుకల్లు సదాశివమ్, కంబదూరు ఓబయ్య పోరాటాలు స్ఫూర్తిదాయకంగా నిలిచాయి.
- నియోజకవర్గంలో రైతులు సంప్రదాయ పంటలతో పాటు అరటి, బొప్పాయి, కళింగర, కర్బూజ, ఖర్జూర, డ్రాగన్ ఫ్రూట్, అవకాడో వంటి వాణిజ్య పంటలనూ పండిస్తున్నారు.
- ఏపీ మోడల్ స్కూల్, కేజీబీవీ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, డిగ్రీ కళాశాలలు ఏర్పాటయ్యాయి.
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత గ్రామ సచివాలయాలు, ఆర్‌బీకేలు, వెల్‌నెస్ సెంటర్ల నిర్మాణం జరిగాయి.
- నియోజకవర్గానికి వరదాయినిగా బీటీపీ (భైరవానితిప్ప ప్రాజెక్టు) నిలిచింది.
- రైతుల శ్రేయస్సు కోసం కళ్యాణదుర్గం మండలం వెంకటంపల్లి, కుందుర్పి మండలం బండమీద పల్లిలో ఒక్కో యూనిట్ రూ.5.50 కోట్ల వ్యయంతో రెండు టమాట ప్రాసెసింగ్ యూనిట్ల ప్రభుత్వం నెలకొల్పుతోంది.
- ప్రకృతి వ్యవసాయంలో ఏటీఎం మోడల్‌లో ఏడాది పొడవునా వివిధ రకాల పంటలను ఇక్కడి రైతులు సాగు చేస్తుంటారు.



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పంటల సాగు కోసం కాలువకు వదిలిన నీరు (ఫైల్)

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో జూన్ 2019 నుంచి 21-01-2024 వరకు జరిగిన సంక్షేమం, అభివృద్ధి వివరాలు ఇలా..

పథకం	లబ్ధిదారులు	లబ్ధి (రూ.కోట్లలో)
వైఎస్సార్ పెంఛన్ కానుక	38,224	రూ.52.37
జగనన్న అమ్మ ఒడి	27,923	రూ.77.72
వైఎస్సార్ చేయూత	16,814	రూ.89.57
వైఎస్సార్ రైతు భరోసా	54944	రూ.34.74
వైఎస్సార్ సున్నా వడ్డీ	30,531	రూ.4.34
వైఎస్సార్ కాపు నేస్తం	1692	రూ.2.54
ఉచిత పంటల బీమా	883	రూ.13.45
జగనన్న విద్యాదీవెన	24,082	రూ.41.67
జగనన్న వసతి దీవెన	22,543	రూ.21.24
వైఎస్సార్ నేతన్న నేస్తం	656	రూ.6.26
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	2,,108	రూ.3.16
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	450	రూ.96 లక్షలు
వైఎస్సార్ వాహనమిత్ర	1,,159	రూ1.15
సున్నా వడ్డీ పంట రుణాలు	18,529	రూ7.88
ఇతర పథకాలు		
జగన్న చేదోడు	5,348	రూ.5.35
వైఎస్సార్ ఆరోగ్య శ్రీ	33,473	రూ.60.61
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	16,299	రూ.11.86
వైఎస్సార్ లా నేస్తం	13	రూ.7 లక్షలు
అగ్రిగోల్డ్	2316	రూ.2.11
అర్చకులు/ఇమాంలు/పాస్టర్లకు సాయం	438	రూ.1.57
జగనన్న విదేశీ విద్యాదీవెన	1	రూ.10 లక్షలు
నాన్ డీబీటీ పథకాల లబ్ధి		
జగనన్న తోడు	3,984	రూ.10.86
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	22,308	రూ.50.05
జగనన్న గోరుముద్ద	33,281	రూ.11.78
జగనన్న విద్యా కానుక	20,6577	రూ.38.02
ఇళ్ల స్థలాలు (భూసేకరణ, పరిహారం చెల్లింపు)	7,216	రూ.12.09

ఎన్నికల బరిలో 15 మంది



ఎన్నికల్లో ఈ సారి కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి 15 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. వైఎస్సార్‌సీపీ తరపున డాక్టర్ తలారి రంగయ్య పోటీ చేస్తుండగా, టీడీపీ అభ్యర్థిగా అమిలినేని సురేంద్రబాబు, కాంగ్రెస్ నుంచి పెరంనేటి రాంభూపాలరెడ్డి, బీఎస్పీ తరపున హరిజన నాగమ్మ, ఆంధ్ర రాష్ట్ర ప్రజాసమితి అభ్యర్థిగా బంగారు గిరిప్రసాదరెడ్డి, జై భారత్ నేషనల్ పార్టీ తరపున పీఎం లక్ష్మణమూర్తి, జై భీమరావు భారత్ పార్టీ అభ్యర్థిగా హరిజన వెంకటేశులు, స్వతంత్ర అభ్యర్థులుగా కురబ ముక్కన్న, గంగూరి సురేష్, తలారి విశ్వనాథ్, ననేవత్ బలరాం నాయక్, బలిజ లక్ష్మీనారాయణ, మీనుగ అశోక్, రమేష్ ఎగిటి, శ్రీరంగరాజుల గోపీనాథ్ రాయల్ పోటీలో ఉన్నారు.

యువకుడి దుర్మరణం

చిలమత్తూరు: స్థానిక థామస్‌మన్రో తోపు సమీపంలో 44వ జాతీయ రహదారిపై చోటు చేసుకున్న ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం పాలయ్యాడు. పోలీసులు తెలిపిన మేరకు.... గోరంట్ల మండలం పాలసముద్రం గ్రామానికి చెందిన నరేష్ (25) బుధవారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై కొడికొండ చెక్‌పోస్టు వైపుగా వెళుతుండగా కోడూరు థామస్‌మన్రో తోపు వద్దకు చేరుకోగానే వెనుక నుంచి వేగంగా దూసుకొచ్చిన వాహనం ఢీకొంది. ఘటనలో రోడ్డుపై పడిన నరేష్... తల ఛిద్రం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్ వాహనాన్ని నిలపకుండా ముందుకు దూసుకెళ్లాడు. ఘటనపై మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ గంగాధర్ తెలిపారు.

టీడీపీ రౌడీ మూకల దౌర్జన్యం

- వైఎస్సార్ సీపీ ప్రచార వాహనం ధ్వంసం



టీడీపీ మూకలు ధ్వంసం చేసిన ప్రచార వాహనం

తనకల్లు: ఎన్నికల వేళ టీడీపీ రౌడీ మూకలు రెచ్చిపోతున్నాయి. వైఎస్సార్ సీపీ నాయకులే లక్ష్యంగా దాడులు చేయడంతో పాటు ప్రచార వాహనాలను ధ్వంసం చేస్తున్నారు. బుధవారం శ్రీసత్యసాయి జిల్లా తనకల్లు మండలం ఈతోడు గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఇందు కోసం కదిరి నుంచి వైఎస్సార్ సీపీకి చెందిన ప్రచార వాహనాన్ని రప్పించారు. జగన్ పాటలు మార్మోగడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. జనం కూడా నృత్యాలు చేస్తూ ప్రచారంలో పాల్గొన్నారు. దీన్ని చూసి ఓర్వలేని పచ్చమూక రెచ్చిపోయింది. ప్రచార కార్యక్రమం ముగిసిన తర్వాత ప్రచార వాహనం కదిరికి వెళ్తుండగా..కోటూరు సమీపంలో అడ్డుకున్నారు. డ్రైవర్‌ను చితకబాదగా, అతనికి తీవ్ర గాయాలయ్యాయి. వాహనానికి ఏర్పాటు చేసిన కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్‌కు చెందిన ఫ్లెక్సీలను చించివేశారు. ఈ ఘటనపై వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి ఎస్ఐ ధరణిబాబుకు ఫిర్యాదు చేశారు. దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

జిత్తులమారి చంద్రబాబును నమ్మొద్దు



బెళుగుప్ప తండాలో ప్రచారం చేస్తున్న విశ్వ, శంకరనారాయణ

- వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శంకరనారాయణ, విశ్వ

బెళుగుప్ప: ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అధికారం చేపట్టిన తర్వాత నెరవేర్చక పోవడం టీడీపీ అధినేత చంద్రబాబు నైజమని, జిత్తులమారి చంద్రబాబు మాయలో పడి మోసపోవద్దని ప్రజలకు వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు మాలగుండ్ల శంకరనారాయణ, వై.విశ్వేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. బెళుగుప్ప, బెళుగుప్ప తండాలో బుధవారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు షోలో వారు మాట్లాడుతూ.. 2014 నుంచి 2019 వరకు టీడీపీ పాలనకు 2019 నుంచి ఇప్పటి వరకూ సీఎం వైఎస్ జగనన్న పాలనకు తేడా గుర్తించాలన్నారు. 2014 ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అధికారం చేపట్టిన తర్వాత చంద్రబాబు నెరవేర్చలేదని గుర్తు చేశారు. 2019 ఎన్నికలకు ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలనూ అధికారం చేపట్టిన తర్వాత నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దన్నారు. సంక్షేమ పథకాల ద్వారా పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచారన్నారు. ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ పెత్తందారి పోకడలతో నియోజకవర్గ అభివృద్ధిని ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఎమ్మెల్యేగా గెలిచి ఐదేళ్లు ప్రజల కంటికి కనిపించకుండా పోయాడని మండిపడ్డారు. కోతల రాయుడు పయ్యావుల కేశవ్‌కు ఈ ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పాలన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మచ్చన్న, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాస్, ఎంపీపీ పెద్దన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజినేయులు, బెళుగుప్ప సహకార సంఘం అధ్యక్షుడు శివలింగప్ప, సర్పంచ్ సాలీబాయి, ఎంపీటీసీలు ఈశ్వర్, శకుంతలాబాయి, మాజీ సర్పంచ్ రామేశ్వరరెడ్డి, భాస్కరరెడ్డి, పూల ప్రసాద్, పాతన్న, పురుషోత్తం, వెంకటేశులు, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి



మృతుడు గోపాలరెడ్డి



మనోహర్ (ఫైల్)

యల్లనూరు: మండలంలోని గడ్డంవారిపల్లికి చెందిన రైతు రాగిపిండి గోపాలరెడ్డి (48) విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. బుధవారం ఉదయం పంటకు నీరు పెట్టేందుకు వెళ్లిన ఆయన విద్యుత్ మోటార్ స్టార్ట్ చేస్తున్న క్రమంలో తీగలు తగిలి షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ గిరిబాబు అక్కడకు చేరుకుని పరిశీలించారు. మృతుడి భార్య గంగాభవానీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

విద్యుదాఘాతంతో యువ రైతు...

కళ్యాణదుర్గం రూరల్: విద్యుత్ షాక్‌కు గురై ఓ యువరైతు మృతి చెందాడు. కుటుంబసభ్యులు తెలిపిన మేరకు... కళ్యాణదుర్గం మండలం ఓబుళాపురం గ్రామానికి చెందిన మనోహర్ (32) టమాట పంట సాగు చేపట్టాడు. బుధవారం ఉదయం పంటను చూసేందుకు వెళ్లిన ఆయన ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ తగిలి షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయనకు భార్య మాలతి, రెండేళ్ల వయసున్న కుమారుడు, 8 నెలల వయసున్న కుమార్తె ఉన్నారు. ఘటనపై కళ్యాణదుర్గం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. కాగా, ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నేత మాదినేని ఉమామహేశ్వరనాయుడు కళ్యాణదుర్గంలోని ఆస్పత్రికి చేరుకుని మనోహర్ మృతదేహాన్ని పరిశీలించి, నివాళులర్పించారు. ఘటనపై కుటుంబసభ్యులతో ఆరా తీసి, అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు.

కరెంట్ షాక్‌తో వృద్ధురాలి మృతి

అమరాపురం: మండలంలోని నగోనపల్లికి చెందిన జయమ్మ (61) బుధవారం విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. బుధవారం ఉదయం దుస్తులు ఉతికి ఇంటి ఆవరణలోని రేకుల షెడ్ వద్ద ఆరవేస్తుండగా కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి షెడ్ మీదుగా ఉన్న విద్యుత్ తీగల నుంచి కరెంట్ ప్రసరిస్తున్నట్లుగా గుర్తించారు. మృతురాలి కుమారుడు నాగిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ.జనార్దననాయుడు తెలిపారు.

దండించాల్సిన వారే దారి తప్పారు!

- పోస్టల్ బ్యాలెట్‌లో దొంగ ఓట్లకు ప్రయత్నం
- ధర్మవరం ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఏపీటీఎఫ్ నేత కోనంకి హల్‌చల్

పుట్టపర్తి అర్బన్: దారి తప్పిన వారిని దండించి జాతి నిర్మాణంలో కీలక పాత్ర పోషించే ఉపాధ్యాయులే తప్పటడుగులు వేశారు. ఓ రాజకీయ పార్టీకి కొమ్ముకాస్తూ ఉపాధ్యాయ వృత్తికే మచ్చతెచ్చారు. వివరాలు.. బుక్కపట్నం మండలం లింగప్పగారిపల్లికి చెందిన అంజన్‌మూర్తి అనే ఉపాధ్యాయుడు పుట్టపర్తి ఫెసిలిటేషన్ కేంద్రంలో 7వ తేదీన పోస్టల్ బ్యాలెట్ వేశారు. అయితే 8వ తేదీ బుధవారం మళ్లీ అదే కేంద్రానికి వచ్చి దొంగ ఓటు వేయడానికి ప్రయత్నించారు. దీంతో తోటి ఉపాధ్యాయులు ఫిర్యాదు చేయగా పోలీసులు, ఎన్నికల సిబ్బంది వారించారు. అయితే అంజన్‌మూర్తి వారిపై తిరగబడి విధులకు ఆటంకం కలిగించి పెద్ద డ్రామాకు తెరలేపాడు. దీంతో అక్కడే ఉన్న పుట్టపర్తి అర్బన్ సీఐ కొండారెడ్డి ఉపాధ్యాయుడిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ధర్మవరంలో ఏపీటీఎఫ్ ఉపాధ్యక్షుడు కోనంకి అశోక్‌కుమార్ మంగళవారం ధర్మవరంలోని ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారు. బుధవారం ఫెసిలిటేషన్ కేంద్రానికి వచ్చారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా కేంద్రంలోకి వెళ్లి హల్ చల్ చేశారు. ఓటర్లను ప్రభావితం చేస్తూ బీజేపీ అభ్యర్థికి ఓటు వేయాలని ఉపాధ్యాయులను ప్రభావితం చేశారు. దీంతో కోనంకి అశోక్ కుమార్‌పై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌టీఎఫ్ నాయకులు కోరారు.



ధర్మవరంలోని ఫెసిలిటేషన్ కేంద్రంలో ఉన్న కోనంకి అశోక్‌కుమార్

జగన్‌ను మరోసారి సీఎం చేసుకుందాం


కసాపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వైవీఆర్


9వ వార్డు ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

• ప్రచారంలో ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

గుంతకల్లు రూరల్: అభివృద్ధికి కేరాఫ్‌గా నిలిచిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసుకుందామని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధానకార్యదర్శి గాదిలింగేశ్వరాబు, సీనియర్ నాయకుడు సుధాకర్ రెడ్డి తదితరులతో కలిసి బుధవారం మండలంలోని కసాపురం గ్రామంలో ఎమ్మెల్యే ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేకు ప్రజలు అడుగడుగునా హారతులు పట్టారు. కసాపురం గ్రామంతో పాటు, నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం అభివృద్ధికి విశేష కృషి చేసిన ఆయనకు పూలమాలలు, శాలువాలతో సత్కారాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడచిన ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో కసాపురం గ్రామంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ మరింత అభివృద్ధి జరగాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. నెట్టికంటి ఆంజనేయస్వామి ఆశీర్వాదంతో మరోసారి జగనన్న ముఖ్యమంత్రి కాబోతున్నారని, మరో ఐదేళ్ల రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. చంద్రబాబు మాయమాటలు విని ఎవ్వరూ మోసపోవద్దన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయడం సాధ్యం కానీ చంద్రబాబుకు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా శంకరనారాయణను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వైఎస్సార్‌సీపీలోకి చేరిన టీడీపీ కార్యకర్తలు

గుంతకల్లుటౌన్: పట్టణంలోని 9వ వార్డుకు చెందిన టీడీపీ కార్యకర్తలు 70 మంది ఎమ్మెల్యే వైవీఆర్ సమక్షంలో బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. జగనన్న ఆవిష్కరించిన నవరత్నాల ఫ్లస్ మేనిఫెస్టో ద్వారా ప్రజలకు జరిగే మేలును వివరించారు. ఎంపీగా శంకరనారాయణ, ఎమ్మెల్యేగా తనను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మహమ్మద్ హుసేన్, వేణు, మధు, మన్సూర్ అహమ్మద్, మాజీ చైర్మన్ జింకల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని దోనిముక్కల రోడ్డు ఏరియాకు చెందిన టీడీపీ నాయకులు హోటల్ రాజు, ఈశ్వర్‌తో పాటు 60 మంది స్థానికులు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. పార్టీ కార్యాలయంలో వారికి ఎమ్మెల్యే కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు వసంతకుమార్, ఉడదాల హనుమేష్, సుధాకర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గాలి వీచింది..విశ్వన్న దండు కదిలింది


విరుపాపల్లిలో విశ్వన్నకు గజమాలతో స్వాగతం పలుకుతున్న పార్టీ నాయకులు


బెళుగుప్ప రోడ్‌షోలో పాల్గొన్న జనం

బెళుగుప్ప: ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ఫ్యాన్ గాలి జోరుగా వీస్తోంది. విశ్వన్న రోడ్‌షో, ప్రచారానికి ఊరూరా జనం నీరాజనం పలుకుతున్నారు. మండల పరిధిలోని విరుపాపల్లి, వెంకటాద్రిపల్లి, ఆవులెన్న, బెళుగుప్ప తండా, బెళుగుప్ప గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి, అనంతపురం ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ బుధవారం చేపట్టిన ఎన్నికల ప్రచారానికి ఆయా గ్రామాల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. విరుపాపల్లిలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మచ్చన్న, సర్పంచ్ ఉమాపతి, సీనియర్ నాయకులు రాదాకృష్ణరెడ్డి, తిమ్మారెడ్డి తదితరులు విశ్వేశ్వరరెడ్డికి ఘన స్వాగతం పలికారు. తదనంతరం వెంకటాద్రిపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆవులెన్న, బెళుగుప్ప తండాలో గిరిజనులు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో రోడ్‌షోతో పార్టీ అభ్యర్థులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. సాయంత్రం బెళుగుప్పలో మారెమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎంపీ అభ్యర్థి శంకర నారాయణతో కలిసి ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్లు, మెయిన్ బజార్, వాల్మీకి సర్కిల్, ఎస్సీకాలనీ రోడ్, వినాయ కనగర్, శీర్పి రోడ్ కాలనీల్లో విస్తృత ప్రచారం చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు త్రిలోక్‌రెడ్డి, మండల కన్వీనర్ మచ్చన్న, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాస్, బెళుగుప్ప సహకార సంఘ అధ్యక్షులు శివలింగప్ప, పార్టీ ప్రచార కమిటీ జిల్లా అధ్యక్షులు పాటిల్ నాగిరెడ్డి, పార్టీ మండల కమిటీ జే భాస్కర్‌రెడ్డి, జె.రామేశ్వరరెడ్డి, సర్పంచులు ఉమాపతి, సాలిబాయి, ఎంపీటీసీ సభ్యులు శకుంతలాబాయి, నాగరత్నమ్మ, నాయకులు శీనానాయక్, గాంగ్యానాయక్, తిప్పేస్వామినాయక్, సుంకానాయక్, ఆవులెన్న నాయకులు వేణుగోపాల్, నారాయణస్వామి, తిప్పయ్య, శ్రీనివాసులు, మాసినేని నరేష్, మురళి, విశ్వనాథ, వెంకటాద్రిపల్లి నాయకులు అశోక్, గోపాల్, శంకర్‌రెడ్డి, ప్రకాశ్, దాసు, ప్రవీణ, విరుపాపల్లి రాజేష్, కొండారెడ్డి ,వంశీ, బెళుగుప్ప నాయకులు పూల ప్రసాద్, వెంకటేశులు, కరుణాకర్, తిమ్మారెడ్డి, రాము రాయల్, బండయ్య, పాతన్న, డైరీ తిప్పేస్వామి, ఎస్సీసెల్ తిప్పేస్వామి, లక్ష్మానాయక్, ప్రసాద్‌రెడ్డి, నరసింహారెడ్డి, తిమ్మన్న, పెద్దన్న పాల్గొన్నారు.

నేడు ప్రణయ్ రెడ్డి ఎన్నికల ప్రచారం

కూడేరు: వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్ వై. ప్రణయ్ రెడ్డి గురువారం మధ్యాహ్నం 3 గంటల నుంచి జయపురం, చోళసముద్రం, కొర్రకోడు గ్రామాల్లో ప్రచారం ఉంటుందని ఎంపీపీ నారాయణ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. తొలుత జయపురంలో ప్రచారం ప్రారంభమవుతుందన్నారు.

క్లుప్తంగా

మాదిగలను మోసం చేసిన బాబుకు ఓటేయొద్దు


ఊటకల్లులో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

గుత్తి రూరల్: ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని, అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే వర్గీకరణ చేసి మాదిగలకు అండగా ఉంటామని మాదిగల ఓట్లతో అధికారంలోకి వచ్చిన తరువాత టీడీపీ, బీజేపీ మోసం చేశాయని అలాంటి పార్టీలకు ఓట్లు వేయద్దని ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర కో–కన్వీనర్ వై.భీమలింగ కోరారు. మండలంలోని ఊటకల్లు గ్రామంలోని ఎస్సీ కాలనీలో వైఎస్సార్‌సీపీ మద్దతుగా ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రచారం చేశారు. బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందాలంటే జగన్ మళ్లీ సీఎం కావాలన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎంపీగా శంకరనారాయణ, ఎమ్మెల్యేగా వై.వెంకట్రామిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సంపత్, లాలెప్ప, పక్కీరప్ప, నరసింహ, జయరాం, సునీల్, ఓబులేసు, శ్రీరాములు, జి.ఓబులేసు, లక్ష్మి, రామాంజనమ్మ పాల్గొన్నారు.

పాలిసెట్‌లో ‘గేట్స్’ విద్యార్థుల ప్రతిభ

గుత్తి: పట్టణ శివారులోని గేట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో ఉచితంగా కోచింగ్ తీసుకున్న విద్యార్థులు పాలిసెట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. 92.66 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. శిక్షణ పొందిన మొత్తం 150 మంది విద్యార్థులు పాలిసెట్ రాయగా 138 (92.66) మంది ఉత్తీర్ణత సాధించారు. పాలిసెట్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను గేట్స్ ఎండీ రఘునాథ్‌రెడ్డి, కరస్పాండెంట్ వీకే పద్మావతమ్మ, డైరెక్టర్ వాణి, ప్రిన్సిపాల్ డాక్టర్ సురయ అభినందించారు.

కొకుంట్ల అభివృద్ధిపై కేశవ్‌కు చిత్తశుద్ధి లేదు


కొకుంట్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి భువనేశ్వరి

ఉరవకొండ : సొంత పంచాయతీ కొకుంట్ల అభివృద్ధిపై పయ్యావుల కేశవ్‌కు చిత్తశుద్ధి లేదని ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి భువనేశ్వరి అన్నారు. బుధవారం మండలంలోని కొకుంట్ల గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. అనంతరం ఎమ్మెల్యే సతీమణి భువనేశ్వరి మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డితో పాటు ఎంపీ అభ్యర్థి శంకరనారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి సతీమణి మంజుల, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, మార్కెట్‌యార్డు చైర్మన్ సుశీలమ్మ, కొకుంట్ల వసంతమ్మ, రాకెట్ల సర్పంచ్ శివమ్మ, పార్టీ రాష్ట్ర నాయకులు రాకెట్ల అశోక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎత్తిపోతల పథకం ద్వారా గుత్తి చెరువుకు నీళ్లు

గుత్తి: రాయలసీమ ఎత్తిపోతుల పథకం ద్వారా గుత్తికి చెరువుకు త్వరలో నీళ్లు వస్తాయని వైఎస్సార్ సీపీ ఐటి వింగ్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి అన్నారు. గుత్తిలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మిడ్ పెన్నార్ ప్రాజెక్ట్ ద్వారా గుత్తికి తాగునీరు సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి, వేయించి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు హరినాథ్, షావలి, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

పార్టీ విజయం కోసం సైనికుల్లా పనిచేయండి



మాట్లాడుతున్న పైలా, చిత్రంలో గిరిజమ్మ, శంకరనారాయణ ,ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి

పామిడి: రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 13న నిర్వహిస్తున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా వైఎస్సార్‌సీపీ విజయానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి, ఎంపీ అభ్యర్థి ఎం.శంకరనారాయణ, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల నాయకులు, కార్యకర్తలు, వార్డు ఇన్‌ఛార్జ్‌లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, పరిశీలకుల సమావేశంలో వారు వేర్వేరుగా పాల్గొని మాట్లాడారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పాలన సాగించారన్నారు. 99 శాతం హామీలను నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌దేన్నారు. 2024 సంవత్సరం సీఎం జగన్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ఓ బైబిల్, భగవద్గీత, ఖురాన్ లాంటిదన్నారు. గత ఎన్నికల్లో ఏ ఒక్క హామీని నెరవేర్చని బాబు, మళ్లీ మోసపూరిత హామీలిచ్చి ప్రజలను మోసం చేస్తున్నాడన్నారు. బాబు తన కుయుక్తులతో ఎన్నికల కమిషన్‌ను చిక్కుల్లో పెట్టి సంక్షేమ పథకాలు అందకుండా ప్రజల నోట్లో మట్టి కొడుతున్నారన్నారు. ఎమ్మెల్యేగా వెంకట్రామిరెడ్డిని, ఎంపీగా శంకరనారాయణ అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కలూరు దిలీప్‌రెడ్డి, మండల ఇన్‌చార్జ్ సీబీ జానకిరామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు జోజోడే కుమార్, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూదన్‌రెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు చీమల నగేష్, సునీల్‌కుమార్‌రెడ్డి, ఓసీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమ్మెత లక్ష్మి, బోయ రామచంద్ర, అనుంపల్లి సూరి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాజన్న రాజ్యం

పామిడి: జగనన్నతోనే రాజన్న రాజ్యం సాధ్యమని పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ అన్నారు. పామిడి పట్టణంతో పాటు మండలంలోని పొగరూరు, తంబళ్లపల్లి గ్రామాల్లో బృందాలుగా ఏర్పడి వైఎస్సార్‌సీపీ నాయకులు ముమ్మర ప్రచారం చేశారు. పైలా నరసింహయ్య, శంకరనారాయణ పట్టణంలోని వస్త్ర వ్యాపారులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. అలాగే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్ మాదిగ ఆధ్వర్యంలో రాయలసీమ కార్యదర్శి ఎంసీ సుంకన్న సారథ్యంలో వైఎస్సార్‌సీపీ విజయంలో భాగంగా ఎమ్మెల్యేగా వై వెంకట్రామిరెడ్డిని, ఎంపీగా ఎం శంకరనారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించి మరోసారి జగన్‌ను సీఎం చేయాలంటూ దళితులు, బహుజనులను కోరారు. ఆయా కార్యక్రమాల్లో మండల ఇన్‌చార్జ్ సీబీ జానకిరామిరెడ్డి, పట్టణ, రూరల్ కన్వీనర్లు జోజోడేకుమార్, కే నారాయణరెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూదన్‌రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి బీ రమణారెడ్డి, వెంకట్రామిరెడ్డి, రఘువీర్, శివారెడ్డి, మనోజ్‌కుమార్, హరినాథ్‌రెడ్డి, మండల నాయకులు, కార్యర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించాలని జోరుగా ప్రచారం

విడపనకల్లు: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు వై.విశ్వేశ్వరరెడ్డి, మాలగుండ్ల శంకరనారాయణ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులు ఓటర్లను అభ్యర్థించారు. బుధవారం మండలంలోని పాలికి, డొనేకల్లు, కడదరబెంచి, పాల్తూరు, విడపనకల్లు, గడేకల్లు, పాలికి, చీకలగురికి, ఉండబండ, డొనేకల్లు, కడదరబెంచి, వి.కొత్తకోట తదితర గ్రామాల్లో జోరుగా ప్రచారం చేశారు. గడేకల్లులో ఎంపీపీ కరణం పుష్పావతి ఆధ్వర్యంలో ఫ్యాను గుర్తుకు ఓటేయాలని ఓటర్లను కోరారు. విడపనకల్లులో మాజీ సర్పంచు దేశాయ్ చంద్రనాథ్, బీసీ సెల్ నియోజవర్గం నాయకులు బోయ నాగేంద్ర, కురుబ గిరిబాబు, ఎస్సీసెల్ జిల్లా నాయకులు సుంకన్న, ఉలిగన్న, యువరాజు నాగరాజు, నాగేంద్ర, మైనార్టీ నాయకులు రియాజ్ ఆధ్వర్యంలో ఎస్సీ,బీసీ, మైనార్టీ కాలనీలో ప్రచారం చేశారు. కడదరబెంచి సర్పంచు ధనలక్ష్మి, దేవరాజు, డొనేకల్లు కురుబ రమేష్,గోపాల్, శివప్ప, శివ, భీమలింగ, లేపాక్షి, వీరభద్రి ప్రచారం చేశారు. హావళిగి, ఉండబండలో జేసీఎస్ కన్వీనర్ భరత్‌రెడ్డి, దేశాయ్ సిద్దార్థ, రఘురాం ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. పాలికి, వేల్పుమడుగు, హంచనహాల్ గ్రామాల్లో మండల కన్వీనర్ బసన్న,గాజుల చిన్న వెంకటేశులు, భీంరెడ్డి, కేసన్న, భీంరావు ప్రచారం చేశారు. కార్యక్రమంలో గీతమ్మ, ఎంపీటీసీలు కురుబ కళావతి, రాజమ్మ, రఘురాం, ఆంజనేయులు,వడ్డే మడకశిర,నరేంద్రరెడ్డి,రాజశేఖర్, సర్పంచు తాసి సుశీల,ఉమాశంకర్,నాయకులు హంపయ్య, ఓబుళప్ప, హేమంత్, అశోక్‌రెడ్డి, తిరుమలేష్, మాధవరెడ్డి, కృష్ణ, మనోహర్, హనుమంతు, భీమేష్, సురేష్‌యాదవ్ పాల్గొన్నారు.

వార్డుల్లో వైఎస్సార్ సీపీ నాయకుల ప్రచారం

గుత్తి: గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని 25 వార్డుల్లో కౌన్సెలర్ల ఆధ్వర్యంలో బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూర్‌బీ, వైస్ చైర్‌పర్సన్లు బిందె వరలక్ష్మి, పద్మలత, గుత్తి ఇన్‌చార్జ్ శ్రీనివాస రెడ్డి, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి, జిల్లా నాయకులు రాజ్‌కుమార్‌రెడ్డి, కోనా శ్రీలత, నిషాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి సీఎం చేసుకుంటేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గుంతకల్లు ఎమ్మెల్యేగా వెంకటరామిరెడ్డి, ఎంపీగా శంకర నారాయణను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ సభ్యుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, పార్టీ పట్టణ, మండల కన్వీనర్లు పీరా, గోవర్ధన్ రెడ్డి, పట్టణ, మండల సచివాలయ కన్వీనర్లు రంగస్వామి, అనీస్, సుభాష్‌రెడ్డి, జిల్లా నాయకులు మధుసూదన్ రెడ్డి, గురుప్రసాద్‌యాదవ్, రంగప్రసాద్‌రాయల్, సీవీ రంగారెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

సోలార్‌గ్రిడ్ ఏర్పాటుతో 5 వేల మందికి ఉపాధి


18వ వార్డులో ప్రచారం చేస్తున్న మున్సిపల్ వీసీ నైరుతిరెడ్డి

గుంతకల్లుటౌన్: గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి రూ.1,000 కోట్లతో దోనిముక్కల సమీపంలో మంజూరు చేయించిన సోలార్ పవర్ ప్రాజెక్టు పనులు పూర్తయ్యాక, స్థానికులు 5 వేల మంది నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని మున్సిపల్ చైర్‌పర్సన్ భవాని తెలిపారు. బుధవారం ఆమె పట్టణంలోని 37, 7వ వార్డులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న ఎమ్మెల్యే వైవీఆర్‌ను మరోసారి ఆశీర్వదించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు కుమారి, లింగన్న, మార్కెట్‌యార్డు చైర్మన్ ఎస్వీఆర్.మోహన్, శంకర్‌నారాయణ సోదరుడు వెంకటేశ్వర్లు, మహదేవ్,వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైవీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి

ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి కోరారు. బుధవారం సాయంత్రం 18వ వార్డు కౌన్సిలర్ మాచర్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఎంపీగా శంకర్‌నారాయణ, ఎమ్మెల్యేగా వైవీఆర్‌లను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. వార్డు ఇన్‌చార్జ్ మాచర్ల శివ, నాయకులు వీరన్న, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

చాబాలలో ఊపందుకున్న ఎన్నికల ప్రచారం


చాబాలలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

వజ్రకరూరు: మండలంలోని చాబాల గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం బుధవారం విస్తృతంగా చేశారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. త్వరలో జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి, అనంతపురం ఎంపీ అభ్యర్థి శంకర నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందని, ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచు మల్లెల జగదీష్, మాజీ వైస్ ఎంపీపీ నారాయణప్ప, ఎంపీటీసీ పెన్న హోబిలం, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు విజయ్‌మోహన్, భీమేష్, రామచంద్ర, గోవర్దన్, జగన్‌సూరి, ఓబుళప్ప, ప్రహ్లాద, ఓబినాథరెడ్డి, చక్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరులో ప్రచారం ..: మండల కేంద్రం వజ్రకరూరులో బుధవారం సాయంత్రం నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచు మోనాలిసా, నా యకులు శశాంక్‌రెడ్డి, రవికాంతరెడ్డి, రామానాయుడు, ఉస్మాన్, నల్లబోతులరాజు, అచ్చనాల మధుసూదన్, రాకెట్లబాబు, వెంకటేశ్వరరెడ్డి, నెట్టికల్లు, జిరాక్సు శివ, సిఖిందర్, ర మేష్, నాగరాజు, నల్లబోతుల కిరణ్, ప్రభుదాస్, సునిల్, బెస్త ఆది, భూమన్న తదితరులు పాల్గొన్నారు.

పెద్దముష్టూరులో ప్రచారం

ఉరవకొండ: మండలంలోని పెద్ద ముష్టూరులో ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి తరపున వైఎస్సార్ సీపీ నాయకులు ఓబయ్య, వెంకటేసులు, గోవిందు, మారెప్ప, వన్నూరుస్వామి, ప్రవీణ్, కె.నరసింహులు ఆధ్వర్యంలో మహిళలు, యువత బుధవారం ప్రచారం చేశారు. ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విశ్వేశ్వరరెడ్డి, ఎంపీగా శంకర నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు.

వెంకటాంపల్లి పెద్దతండాలో టీడీపీకి ఎదురుదెబ్బ


విశ్వేశ్వరరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన వెంకటాంపల్లి పెద్దతండా టీడీపీ నాయకులు

వజ్రకరూరు: మండలంలోని వెంకటాంపల్లిపెద్ద తండా (రూపానాయక్‌తండా)లో టీడీపీకి ఎదురు దెబ్బ తగిలింది. బుధవారం ఉరవకొండ లోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వెంకటాంపల్లిపెద్దతండాకు చెందిన టీడీపీకి నాయకులు భీమానాయక్, రమావత్ భానునాయక్, గోపినాయక్, డాక్యానాయక్, టోగ్యనాయక్ తదితరులతోపాటు మరో 30 మంది వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఉరవకొండ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వరరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదారంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీ లోచేరిన వారు మాట్లాడుతూ రాష్ట్రానికి మరోమారు జగన్ మోహన్‌రెడ్డి సీఎం కావాల్సిన అవసరం ఉందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ విజయానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచు కొర్రా శివాజీ నాయక్, ఎస్టీసెల్ జిల్లా కార్యదర్శి సామానాయక్, ఉపసర్పంచు వెంకటేష్‌నాయక్, యువజన కార్యదర్శి నాగరాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.మండలంలోని చాబాలకు చెందిన టీడీపీ నాయకుడు బండారు సురేష్‌తోపాటు మరికొందరు వైఎస్సార్ సీపీలో బుధవారం చేరారు. పార్టీలో చేరిన వారికి స్థానిక సర్పంచు మల్లెల జగదీష్, మాజీ వైస్ ఎంపీపీ నారాయణప్ప తదితరులు వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

ముగిసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

గుంతకల్లు: సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా పోస్టల్ ఓటింగ్ ఘట్టం బుధవారం ముగిసింది. అయితే అత్యవసర సేవలందించే ఉద్యోగులకు ఈ నెల 10 వరకూ పోస్టల్ బ్యాలెట్ వినియోగించడానికి అవకాశం ఉంటుదని నోడల్ ఆఫీసర్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. స్థానిక డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మున్సిపల్ హైస్కూల్, ఆర్వో కార్యాలయంలో ఉద్యోగులకు, పోలీసు సిబ్బంది, ఇతరులకు వేర్వేరుగా దాదాపు 6 ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 2,936 మంది పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోగా అందులో 2,319 మంది ఓటు వేశారన్నారు. అలాగే దివ్యాంగులు, 85 ఏళ్లు పైబడిన వారు 276 మంది దరఖాస్తు చేసుకోగా 245 మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు ఆయన వివరించారు.

జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం

గుత్తి రూరల్: సంక్షేమ సారథి జగనన్నను మరోమారు ముఖ్యమంత్రి చేసుకుందామని ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, సర్పంచ్‌లు విజయలక్ష్మి, మహబూబ్‌బీ, సుశీలమ్మ, సుందరమ్మ, అప్పావెంకటేష్, మార్కెట్‌యార్డు చైర్ పర్సన్ సునీలయాదవ్ కోరారు. బుధవారం మండలంలోని రజాపురం, మార్నేపల్లి, నేమతాబాదు, బసినేపల్లి, బసినేపల్లి తండా గ్రామాల్లో వారు ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ఎంపీగా శంకరనారాయణ, ఎమ్మెల్యేగా వెంకట్రామిరెడ్డి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, నాయకులు రఘునాథ్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, బేడల వెంకట్రాముడు, రాముయాదవ్, సుభాష్‌రెడ్డి, మల్లయ్యయాదవ్, ప్రవీణ్‌కుమార్‌యాదవ్, విశ్వనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

కూడేరు: మండలంలోని ముద్దలాపురం సమీపాన బుధవారం అనంతపురం–బళ్లారి ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని కూడేరు ఆస్పత్రిలో చికిత్స పొందారు. బెంగళూరుకు చెందిన వీరు బళ్లారికి వెళ్లి తిరిగి వస్తుండగా, ఘటన చోటు చేసుకుంది.